## క్లుప్తంగా

### కంటి వెలుగు శిబిరం ప్రారంభం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సునీతరెడ్డి, మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గూడూరు గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ నెంబర్ మన్సూర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, వీరేష్, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### అందుబాటులోని రైస్‌మిల్లుల్లో ధాన్యం తీసుకోవాలి

పాపన్నపేట(మెదక్): అందుబాటులో ఉన్న రైస్‌మిల్లుల్లో ధాన్యం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సివిల్ సప్లయ్ కమిషనర్ అనిల్ కుమార్‌కు లేఖ రాసినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసిన ధాన్యాన్ని, ఎంపిక చేసిన రైస్ మిల్లులకే పంపాలన్న నిబంధనలు రైతుకు ఇబ్బందిగా మారాయన్నారు. కమిషనర్ స్పందించి అనుకూలంగా ఉన్న రైస్‌మిల్లుకు, ధాన్యం తరలించేలా అవకాశం కల్పించాలని కోరారు.

### సమ్మర్ క్యాంపులు ప్రారంభం



కోచ్‌తో క్రీడాకారులు

పాపన్నపేట(మెదక్): మండలంలోని కొడుపాక, చీకోడ్ లింగాయపల్లి గ్రామాల్లో మంగళవారం క్రీడా నైపుణ్య సమ్మర్ క్యాంపులు ప్రారంభమయ్యాయి. మే 31 వరకు జరిగే కార్యక్రమంలో వాలీబాల్‌లో క్రీడాకారులకు నైపుణ్యాలు నేర్పేందుకు శిక్షణ ఇస్తారని కోచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడుపాక కోచ్ పంతుల నరేష్, ముజ్జు, హెచ్‌ఎం నవీన్, లింగాయలపల్లిలో హెచ్‌ఎం సిద్ధిరాములు, సర్పంచ్ నవీన్‌గౌడ్, కిష్టయ్య, శ్రీకాంత్, సొసైటీ చైర్మన్ దత్తురాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### నేటి నుంచి ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో బుధవారం నుంచి రేణుకా ఎలమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ, భజన బృందం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు ఈ నెల 5 వరకు కొనసాగుతున్నారు. ఈ నెల 5న ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన, అమ్మవారికి బోనాలు, అన్నదానం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

### సిగ్నల్స్ పని చేయక ఇబ్బందులు

నర్సాపూర్: పట్టణ కేంద్రం నర్సాపూర్ చౌరస్తాలోని సిగ్నల్స్ పని చేయనందున వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. జాతీయ రహదారి చౌరస్తాలో సిగ్నల్స్ కొన్ని రోజులుగా పని చేయడం లేదు. అవి పని చేయనందున వాహనదారులు ఎవరికివారు చౌరస్తాలో వెళ్తున్నారు. కొందరు తమ ఇష్టానుసారంగా అతి వేగంగా వెళ్లడంతో ఇతరులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా సిగ్నల్స్ పని చేసిన సమయంలో పోలీసు శాఖ నుంచి ఎవరు ఉండనందున కొందరు వ్యక్తులు రెడ్ సిగ్నల్ పడినా ముందుకు వెళ్తున్నారు. దీంతో ఇతర మార్గంలో వెళ్లాల్సిన వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా సిగ్నల్స్ మరమ్మతులు చేయించి చౌరస్తాలో కానిస్టేబుల్‌ను నియమించి సిగ్నల్స్ మేరకు వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

### పీహెచ్‌సీలో మహిళలకు వైద్య పరీక్షలు



మహిళలకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు వికాస్, కృతికారెడ్డి అన్నారు. ఉదయం నుంచి నిర్వహించిన వైద్య పరీక్షల్లో 83 మంది మహిళలు వైద్యపరీక్షలు జరుపుకున్నారు. మహిళలకు 9 రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు.

# నష్టపరిహారం వచ్చేలా చూస్తాం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి



టెంకటిలో పంటలను పరిశీలిస్తున్న డీఎఫ్‌ఓ రవిప్రసాద్



నర్సాపూర్ రూరల్: అచ్చంపేటలో పంటను పరిశీలిస్తున్న సునీతారెడ్డి, మదన్‌రెడ్డి



చిన్నశంకరంపేట(మెదక్): పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



హవేళిఘనాపూర్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



నర్సాపూర్ రూరల్: పంట పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ ఏడీ సురేఖ, అధికారులు

నర్సాపూర్ రూరల్: వడగళ్ల వానతో వరి పంట నేలరాలి నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని అచ్చంపేట, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి, నర్సాపూర్, కాగజ్ ముద్దుర్ తదితర గ్రామాల్లో నేలరాలిన వరి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, శివకుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీధర్‌గుప్తా, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శేఖర్, రెడ్డిపల్లి, లింగాపూర్ సర్పంచ్‌లు వెంకటేష్‌గౌడ్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వడగళ్ల వర్షంతో మండల వ్యాప్తంగా 390 ఎకరాల్లో పంట నేలరాలి నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ ఏడి సురేఖ తెలిపారు. మంగళవారం అచ్చంపేట, బ్రాహ్మణపల్లి, లింగాపూర్, గొల్లపల్లి, కాగజ్ ముద్దుర్ ఇతర గ్రామాల్లో పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ దుర్గాప్రసాద్ ఇతర వాసా అధికారులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని దరిపల్లి సూరారం గ్రామాల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు నష్టపోయిన పంటల వివరాలను మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ ప్రవీణ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు, రైతులున్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని టెంకటి గ్రామంలో నష్టపోయిన పంటలను డీఎఫ్‌ఓ, మండల ప్రత్యేకాధికారి రవిప్రసాద్ పరిశీలించారు. ఆయన వెంట ఏఈఓ స్వాతి, సర్పంచ్ సుధాకర్, ఎఫ్‌ఆర్‌ఓ వికాస్, సిబ్బంది శ్రీనివాస్ తదితరులున్నారు.

మెదక్ రూరల్: అకాల వర్షాలతో తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హవేళిఘనాపూర్ మండలంలోని కుచన్‌పల్లి, ఫరీద్‌పూర్, జక్కన్నపేట, బూర్గుపల్లి, గాజిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అలాగే కుచన్‌పల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్‌షార్ట్‌తో దగ్ధమైన రెండు నివాస గృహాల బాధితులకు రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. పీసీసీ నాయకుడు ఆంజనేయులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంచెందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాభావం ధార్మిక చింతనకు మార్గం



రాజశేఖర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

పాపన్నపేట(మెదక్): సేవా భావం ధార్మిక చింతనకు మార్గమని బీజేపీ నాయకుడు హైకోర్టు న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్ అన్నారు. మంగళవారం పాపన్నపేటలోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అనంతరం ఆలయ పునరుద్ధరణకు రూ.లక్ష విరాళం ప్రకటించారు. ముఖ్యంగా యువతలో మంచి అలవాట్లు పెంపొందించేందుకు ఆటలు, లైబ్రరీలు, జిమ్‌లు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్, పోతేదార్ మల్లన్న, ఆలయ కమిటీ సభ్యులు కిషన్‌రెడ్డి, రవీందర్, సత్తాగౌడ్, నరేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదాంబ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవాలు

నిజాంపేట(మెదక్): మండలంలోని జడ్చెరువు తండా గ్రామంలో మంగళవారం జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ ఐదవ వార్షికోత్సవంలో భాగంగా గిరిజనులు భోగి బండార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గిరిజనులు మంగ్యా నాయక్, బాల్యా, సేనాపతి, లౌక్యా, రాజు, తుక్యా, రావుజ్య నాయక్, కాంగ్రెస్ నాయకులు లింగం గౌడ్, శ్యామ్ రెడ్డి, యాదగిరి, మహేందర్‌రెడ్డి, రామచంద్రగౌడ్, నారా గౌడ్, ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, అజయ్, రమేష్ గౌడ్, బైరం కుమార్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో ఎల్లమ్మ ఆలయ 6వ వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం అమ్మవారిని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగంగౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, వెంకట్‌రెడ్డి, మన్సూర్, రామానుజం తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని చిన్నశివునూర్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా ఎల్లమ్మ కల్యాణం నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ అశోక్, ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, పాల్గొన్నారు.



చేగుంట(తూప్రాన్): ఎల్లమ్మ కల్యాణం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

### అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామంలో మంగళవారం అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్‌చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ భారతీ, దళిత సంఘాల నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### నిరాడంబరంగా రంగనాయక స్వామి కల్యాణం



స్వామివారి కల్యాణంలో భక్తులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటలో రంగనాయక స్వామి కల్యాణం మంగళవారం నిరాడంబరంగా జరిగింది. అంతకుముందు స్వామి వారికి, అమ్మవారికి భక్తులు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి డిమాండ్



వెల్దుర్తి(తూప్రాన్): శేరీలో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి విమర్శించారు. ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని శేరీల, వెల్దుర్తి, హకింపేట, అచ్చంపేట, మెల్లూర్ గ్రామాల్లో వడగండ్ల వానకు దెబ్బతిన్న వరిపంటను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు మల్లేశం, సేవాదళ్ అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణాగౌడ్, దుర్గాగౌడ్, మైసయ్య, మహేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి

వైసీపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి సంజీవరావు



మాట్లాడుతున్న సంజీవరావు

అల్లాదుర్గం(మెదక్): అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఏలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని వైఎస్సార్‌సీపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి సంజీవరావు డిమాండ్ చేశారు. సోమవారం అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ.. అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న, జొన్న, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన చెప్పారు. వైసీపీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలను బయట తిరగకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాకేశ్, సురేశ్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం

వెల్దుర్తి(తూప్రాన్): రైతులెవ్వరూ అధైర్య పడొద్దని, వడగళ్ల వానతో దెబ్బతిన్న ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని చెర్లపల్లి, వెల్దుర్తి తదితర గ్రామాలను వారు అధికారులతో కలిసి పర్యటించి, వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, ఏడీఏ పద్మ, తహసీల్దార్ నాగవర్ధన్, సర్పంచ్ అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, వెంకటేశం పాల్గొన్నారు. మండల కేంద్రం మాసాయిపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను వారు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, అచ్చంపేట ఎంపీటీసీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, డైరెక్టర్ నర్సింలు, జిల్లా కో ఆప్షన్ మన్సూర్, నాయకులు నాగరాజు, అశోక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): పశువుల చోరీకి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు మంగళవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డితో తమ బాధలు చెప్పుకున్నారు. చోరీకి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమ పశువులకు పరిహారం ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డికి ఫోన్ చేసి పశువుల చోరీకి పాల్పడిన వ్యక్తుల నుంచి రైతులకు పరిహారం ఇప్పించాలని ఆదేశించారు.

## ఎలా తొలగిస్తారు?

తహసీల్దార్‌ను అడ్డుకున్న అక్రమార్కులు

మెదక్ మున్సిపాలిటీ: మా స్థలంలో మేము నిర్మాణాలు చేసుకుంటున్నాం. మీరు ఎలా తొలగిస్తారంటూ కొందరు తహసీల్దార్‌ను అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే...అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలపై సాక్షి దినపత్రికలో వేసేయ్ పాగా శీర్షిక వచ్చిన కథనంపై హవేళిఘణపూర్ తహశీల్దార్ స్పందించారు. మంగళవారం తహసీల్దార్ నవీన్ తన సిబ్బందితో ఔరంగాబాద్ శివారులోని సర్వే నెంబర్ 78లో గల అసైన్డ్ భూమిలో వేసిన అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డోజర్‌తో వాటిని తొలగించారు. విషయం తెలుసుకున్న అక్రమ నిర్మాణ దారులు వెంటనే అక్కడకు చేరుకొని తహసీల్దార్‌ను అడ్డుకున్నారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించేది లేదని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై నివేదిక రూపొందించి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.



అసైన్డ్ భూముల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

## బుడగ జంగాలలకు చట్టసభల్లో అవకాశం కల్పించాలి

బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షుడి డిమాండ్

తూప్రాన్: రాష్ట్రంలో బేడ బుడగ జంగాలకు చట్టసభలో అవకాశం కల్పించాలని బేడ బుడగ జంగాల సంగం ఉమ్మిడి మెదక్ జిల్లా అధ్యక్షుడు చింతల దశరథ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బేడ బుడగ జంగాల సంఘం వరంగల్ మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరికి వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో బేడ బుడగ జంగాల సంఖ్య 6.50లక్షల జనాభా కలిగి ఉన్న తమకు ఎస్సీ కోటలో చట్టసభలో సముచిత న్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు నర్సింలు, పెంటయ్య, నర్సింలు, చంద్రయ్య, నర్సింగరావు, అజయ్ బాబు, యాదగిరి, శ్రీను, శివ, సత్యనారాయణ, అఖిల్ బాబు, వెంకటయ్య, శంకర్ తదితరులు అందరూ పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

◆ **కంటివెలుగు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి**

వెల్దుర్తి(తూప్రాన్): అంధత్వ నివారణకు కంటి వెలుగు శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని అందుగులపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వినోద, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు నరేందర్‌రెడ్డి, ఆత్మకమిటీ డైరెక్టర్ నర్సింలు, మల్లేశంగౌడ్, ఎంపీఓ విష్ణుశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని భుజిరంపేటలో కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ఎంపీపీ రాజునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, డాక్టర్ సృజన, సర్పంచ్ వనజా, ఎంపీటీసీ సత్తయ్య, మండల బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షుడు రామాగౌడ్, నాయకులు శ్యాంసుదర్‌రావు, నాయికోటి లింగం, అమర్‌సింగ్, యాదాగౌడ్, శ్రీనివాస్, ఉపసర్పంచ్ సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి పంట పొలాన్ని పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారి, ఏపీడీ భీమయ్య అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని పొడిచన్‌పల్లి ఐకేపీ సెంటర్, నష్ట పోయిన పొలాలు, కొత్తపల్లిలోని కంటి వెలుగు కార్యక్రమం పరిశీలించారు. ఆయన వెంట ఏపీఎం సాయిలు ,వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

◆ **కేంద్రాలకు ప్యాడీ క్లీనర్ల తరలింపు**

నర్సాపూర్: తమ పరిధిలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్యాడీ క్లీనర్లు తరలించామని వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) కార్యదర్శి ఐశ్వర్యలక్ష్మి చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... తమ పరిధిలో నర్సాపూర్, శివ్వంపేట, హత్నూర, కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండలాలు ఉన్నాయని అన్నారు. తమ కమిటీ వద్ద 84 ప్యాడీ క్లీనర్లు, 44 తేమను పరీక్షించే యంత్రాలు, 800 టార్పాలిన్లు, తూకం యంత్రాలు 70 వరకు ఉండగా వాటన్నింటిని ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించామని వివరించారు.

◆ **రైతులను ఆదుకోవాలి**

నర్సాపూర్: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమణరావు కోరారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలతో వరి, కూరగాయలు, మామిడి తదితర పంటలు సాగు చేస్తున్న రైతులు నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.40వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

◆ **పారిశుధ్య కార్మికులను మభ్యపెడుతున్న ప్రభుత్వం**

మనోహరాబాద్(తూప్రాన్): పంచాయతీ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు రూ. 26 వేలు చెల్లించాలని పోరాడుతుంటే సీఎం కేసీఆర్ రూ. 1000 పెంచి, వారిని మభ్యపెడుతున్నాడని జిల్లా పంచాయతీ కార్మికుల జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మంగళవారం అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరి చేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులకు రూ.1000 పెంచి శుభవార్త అంటు వారిని మోసం చేశాడన్నారు. కనీసం వారికి రూ. 8500 చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వామి, అంజయ్య, రమేశ్, బాలమణి, శోభ, ఎల్లమ్మ తదితరులున్నారు.

02జీజేడబల్యూ83: మాట్లాడుతున్న ఆసిఫ్

◆ **రగ్బీ సమ్మర్ క్యాంపు ప్రారంభం**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో రగ్బీ వేసవి శిక్షణ శిబిరాన్ని కోచ్ గణేశ్ రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 8 నుంచి 18 ఏళ్ల వయసు గల బాల బాలికలకు రగ్బీ క్రీడలో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న బాలబాలికలు ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు మోడల్ పాఠశాల మైదానంకు రావాలని కోచ్ తెలిపారు.

◆ **బాధితులకు ఆర్థిక సాయం**

చేగుంట(తూప్రాన్): మండలంలోని పులిగుట్ట తండాలో ఇటీవల గుడిసె దగ్ధమైన బాధితులకు ప్రభుత్వం తరపున రెవెన్యూ అధికారి పరిహారం అందించారు. గుడిసె దగ్ధమైన విషయంలో ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా చందర్, రతన్ కుటుంబాలకు రూ.6వేల చొప్పున మంజూరయ్యాయి. ఈ డబ్బులను వారికి ఆర్‌ఐ ధన్‌సింగ్ అందించారు.

◆ **అదనపు పనులతో ఇబ్బందులు**

నర్సాపూర్: తమతో అదనపు పనులు చేయించడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవరు యాదగిరి తదితరులు మాట్లాడుతూ.. తాము మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్నామని, తమ విధుల్లో భాగంగా తెల్లవారక ముందు నుంచి తమ విధులు ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం పూట తాము విశ్రాంతి తీసుకుంటేనే మరునాడు డ్యూటీ చేయగలుగుతామని చెప్పారు. మున్సిపాలిటీకి చెందిన కొందరు ఉద్యోగులు తమను మధ్యాహ్నం పూట తమ సొంత పనుల కోసం వెళ్లేందుకు వాహనాలు నడిపేందుకు తమను తీసుకెళ్తున్నారని వారు ఆరోపించారు. తాము రాలేమని చెబితే డ్యూటీ నుంచి తొలగిస్తామని హెచ్చరిస్తున్నారని అన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్‌ను వివరణ కోరగా.. తన దృష్టికి రాలేదని, సొంత పనులు, అదనపు డ్యూటీలు వేయకుండా చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు.

◆ **పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సర్పంచ్ మద్దతు**

చేగుంట(తూప్రాన్): పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మండలంలోని పోతిన్‌శెట్టిపల్లి సర్పంచ్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా తమ గ్రామ పంచాయతీకి ఇతర కార్యదర్శులను పంపించొద్దని, సర్పంచ్ నెల్లూరు పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఉపసర్పంచ్ నాగేందర్‌రెడ్డితో సమ్మెకు సంఘీభావం తెలిపారు.

◆ **ధాన్యం రంగు మారకుండా చర్యలు**

చిలప్‌చెడ్(నర్సాపూర్): కురుస్తున్న వర్షాలతో ధాన్యం రంగు మారకుండా రైతులు తగిన చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షంతో పొలంలో, కళ్లాలలో తడిన ధాన్యం రంగు మారకుండా, మొలకలు రాకుండా రైతులు 5 శాతం ద్రావణం ( 10 లీటర్ల నీటికి అరకిలో) ఉప్పు కలిపి పిచికారీ చేయాలని, లేదా నేరుగా వెదజల్లాలని సూచించారు.

◆ **కార్మికులకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు**

నర్సాపూర్: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కార్మికుల కోసం నర్సాపూర్‌లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్మికుల సంక్షేమ బోర్డు, సీఎస్‌సీ హెల్త్‌కేర్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సత్యేంద్రప్రసాద్ తెలిపారు.

◆ **సన్మానం**

కొల్చారం(నర్సాపూర్): మండలం ఎనగండ్ల గ్రామంలో కంటి వెలుగు వైద్య శిబిరం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బందిని గ్రామ సర్పంచ్ వీరారెడ్డి సన్మానించారు. ఎంపీపీ మంజుల, ఉప సర్పంచ్ సుమలత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

◆ **జేపీఎస్‌ల నిరసన**

మెదక్ కలెక్టరేట్: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జేపీఎస్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఐదవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కలెక్టరేట్ వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమ్మె శిబిరం వద్ద మహిళా కార్యదర్శులు వారి డిమాండ్లతో కూడిన ముగ్గులు వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సభ్యుల మౌనిక, వెంకటేష్, శ్రీకాంత్, భాను కుమార్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

◆ **వేతన పెంపుపై హర్షం**

శివ్వంపేట్(నర్సాపూర్): సీఎం కేసీఆర్ పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచడంతో బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరి విరేశం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణాగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ తక్కువ వేతనాలతో ఇబ్బందులు పడుతున్న పంచాయతీ పారిశుధ్య కార్మికుల ఇబ్బందులను గుర్తించి, వారి వేతనానికి అదనంగా రూ. 1000 పెంచడం ద్వారా వారి కుటుంబాలలో ఆనందం నెలకొందన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ లాయిక్, బీఆర్‌ఎస్ నాయకులు రాంచందర్‌గౌడ్, భిక్షపతి, శ్రీశైలం, మహేందర్‌రెడ్డి, నర్సారెడ్డి, వెంకటేశ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **వర్షపు నీటిలో ధాన్యం రాశులు**



రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం నర్సంపల్లి తండా పరిధిలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీవర్షంతో ధాన్యం రాశులు పూర్తిగా తడిసిపోయాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని గిరిజన రైతులు విజ్ఞప్తిచేశారు.

◆ **హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరం ప్రారంభం**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని భుజిరంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో హ్యాండ్‌బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని పాఠశాల హెచ్‌ఎం మహపుజొద్దీన్ మంగళవారం ప్రారంభించారు. పీఈటీ మహిపాల్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.